502) పాడి

ప॥ అదివో చూడరో అందరు మొక్కరో। గుదిగొనె బ్రహ్మము కోనేటిదరిని॥

చ॥ రవిమండలమున రంజిల్లుతేజము। దివి జంద్రునితేజము।
భువి ననలంబున బొడమినతేజము। వివిధంబులైనవిశ్వతేజము॥

చ॥ క్షీరాంబుధిలో జెలగుసాకారము। సారె వైకుంఠపుసాకారము।
యీరీతి యోగీంద్రులెంచుసాకారము। సారెకు జగములసాకారము॥

చ॥ పొలసినయాగంబులలో ఫలమును। పలుతపములలో ఫలమును।
తలచినతలపుల దానఫలంబును। బలిమి శ్రీవేంకటపతియే ఫలము॥